## మోడల్ స్కూల్‌లో ఇంటర్మీడియట్ పరీక్షా కేంద్రం ఏర్పాటు



యాడికి, ఫిబ్రవరి 21 (అనంత ప్రభ )
యాడికి మండలంలోని రాయలచెరువు సమీపంలో గల మోడల్ స్కూల్ లో ప్రభుత్వం ఇంటర్మీడియట్ పరీక్షల కేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ ఉష తెలిపారు. ఈ పరీక్షా కేంద్రంలో యాడికి మండలంలోని వేములపాడు కస్తూరిబా గాంధీ బాలిక విద్యాలయం విద్యార్థులు, యాడికి మండల కేంద్రంలోని జెసిడిఆర్ జూనియర్ కాలేజీ విద్యార్థులు, అలాగే ఆదర్శ పాఠశాల ఇంటర్మీడియట్ విద్యార్థులు పరీక్షలు రాయనున్నట్లు ఆమె వెల్లడించారు. ఈ పరీక్షలు ఈనెల 23వ తేదీ నుండి ప్రారంభం అవుతాయని పేర్కొంటూ, పరీక్షల నిర్వహణకు అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తిచేసినట్లు తెలిపారు. విద్యార్థులు సమయానికి పరీక్ష కేంద్రానికి చేరుకోవాలని, పరీక్షా నియమావళిని ఖచ్చితంగా పాటించాలని ఆమె సూచించారు

## త్రుటిలో తప్పిన భారీ ప్రమాదం







యాడికి, ఫిబ్రవరి 21 (అనంత ప్రభ )
యాడికి మండల కేంద్రంలోని గుత్తి రోడ్డులో పెట్రోల్ బంక్ సమీపంలో గల బ్రిడ్జి కింద ఉన్న వేస్టేజ్ చెత్తాచెదారాలకు గుర్తుతెలియని ఆకతాయిలు నిప్పు పెట్టడంతో పెద్ద అగ్నిప్రమాదానికి త్రుటిలో తప్పిన సంఘటన చోటుచేసుకుంది. చెత్తాచెదారాలు భారీగా మండిపోతుండగా విషయం తెలుసుకున్న పంచాయతీ అభివృద్ధి అధికారి సాయి అరుణ్ కుమార్, పంచాయతీ మేస్త్రి రహంతుల్లా వెంటనే సంఘటన స్థలానికి చేరుకుని సిబ్బందిని అప్రమత్తం చేశారు. నీటి టాంకర్ ద్వారా మంటలను అదుపులోకి తీసుకువచ్చి పూర్తిగా ఆర్పివేశారు. సమీపంలోనే టింబర్ డిపో, పెట్రోల్ బంక్, ఆయిల్ ఫ్యాక్టరీ ఉండడంతో మంటలు విస్తరిస్తే పెద్ద ప్రమాదం జరిగే అవకాశం ఉండేదని స్థానికులు ఆందోళన వ్యక్తం చేశారు. సమయానికి పంచాయతీ సిబ్బంది స్పందించడం వల్ల భారీ ప్రమాదం తప్పిందని ప్రజలు ప్రశంసించారు

## ఆదర్శ పాఠశాలలో మత్తుపదార్థాలపై విద్యార్థులకు అవగాహన




యాడికి, ఫిబ్రవరి 21 (అనంత ప్రభ)
యాడికి మండలంలోని మోడల్ స్కూల్‌లో శనివారం మత్తు పదార్థాల వినియోగానికి వ్యతిరేకంగా సే నో టు డ్రగ్స్ పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గుత్తి ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్ కె. ఉమాదేవి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మత్తు పదార్థాల వినియోగం వల్ల యువత శారీరకంగా, మానసికంగా, సామాజికంగా తీవ్ర దుష్పరిణామాలను ఎదుర్కొంటారని పేర్కొన్నారు. యువత మత్తుకు బానిసలై తమ భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని, జీవిత లక్ష్యాలను సాధించేందుకు మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని సూచించారు. యాడికి సీఐ శ్రీనివాసులు మాట్లాడుతూ మత్తు పదార్థాల వినియోగం, విక్రయం, రవాణా వంటి కార్యకలాపాలు చట్టరీత్యా నేరమని తెలిపారు. డ్రగ్స్‌కు సంబంధించిన అక్రమ కార్యకలాపాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అనంతరం విద్యార్థులు మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్ ఉష, ఉపాధ్యాయులు, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు

## కేజీబీవీ లో అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవం




యాడికి, ఫిబ్రవరి 21 (అనంత ప్రభ)
యాడికి మండలంలోని కస్తూరిబా గాంధీ బాలిక విద్యాలయంలో అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవాన్ని శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రత్యేక అధికారి నిర్మల మాట్లాడుతూ మనం చిన్నతనంలో కుటుంబ సభ్యుల ద్వారా నేర్చుకునే భాషను మాతృభాష అని అన్నారు. మాతృభాష మన వ్యక్తిత్వానికి, గుర్తింపుకు ఎంతో ముఖ్యమని తెలిపారు. మన సంప్రదాయాలు, సంస్కృతి, వారసత్వాన్ని అర్థం చేసుకోవడంలో మాతృభాష కీలక పాత్ర పోషిస్తుందని చెప్పారు. విద్యార్థులు మెరుగైన అభ్యాసం కోసం మాతృభాషను విస్తృతంగా ఉపయోగించాలని సూచించారు. కేవలం సమాచారాన్ని చెప్పడానికి మాత్రమే కాకుండా, మన సంస్కృతిలో భాగమైన మాతృభాష విలువను గుర్తించాలనే లక్ష్యంతో ప్రతి సంవత్సరం ఫిబ్రవరి 21న అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవాన్ని నిర్వహిస్తారని వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు

## పరిశుభ్రత మనందరి బాధ్యత






యాడికి, ఫిబ్రవరి 21 (అనంత ప్రభ)
యాడికిలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని డిప్యూటీ ఎంపీడీవో శశికళ, యాడికి పంచాయతీ అభివృద్ధి అధికారి సాయి అరుణ్ కుమార్ శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి నెల మూడో శనివారం పర్యావరణ పరిరక్షణ లక్ష్యంగా స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తోందని తెలిపారు. ప్రతి ఒక్కరూ తడి చెత్త, పొడి చెత్తను వేరు చేసి మీ ఇంటి దగ్గరకు వచ్చే పంచాయతీ ట్రాక్టర్లకు ఇవ్వాలని, చెత్తను ఎక్కడపడితే అక్కడ వే-యకుండా పరిశుభ్రంగా ఉంచాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. పరిశుభ్రతపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు పంచాయతీ కార్యాలయం నుండి గాంధీ విగ్రహం సమీపం వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో పరిశుభ్రత మనందరి బాధ్యత , ప్లాస్టిక్ కవర్ వాడకు ప్రాణాలు తీయకు వంటి నినాదాలతో ఫ్లకార్డులు ప్రదర్శిస్తూ ప్రజలను చైతన్యపరిచారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సిబ్బంది మేస్త్రి రహంతుల్లా, సచివాలయ సిబ్బంది, వైద్య సిబ్బంది, పారిశుద్ధ కార్మికులు తదితరులు పాల్గొన్నారు

## బాల్య వివాహాలు చట్ట రిత్య నేరం రెండేళ్లు జైలు శిక్ష లక్ష రూపాయలు జరినామా ఐసిడిఎస్ సూపర్వైజర్ కల్పన



శింగనమల, ఫిబ్రవరి 21 (అనంత ప్రభ)
సింగనమల మండల వ్యాప్తంగా తల్లిదండ్రులు తమ పిల్లలకు బాల్య వివాహాలు చేస్తే చట్టరిస్తే నేరమని రెండేళ్లు జైలు శిక్ష లక్ష రూపాయలు జరినామా విధిస్తుందని ఐసిడిఎస్ సూపర్వైజర్ కల్పన అన్నారు బాల్య వివాహ రహిత ఆంధ్ర ప్రదేశ్ ప్రోగ్రాములు భాగంగా సింగనమల మండల పరిధిలోని సోదనపల్లి ఎస్సీ కాలనీ మినీ అంగన్వాడి సెంటర్ లో బాల్య వివాహాల వందరోజుల జాతీయ అవగాహన కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా వైసీ డేస్ సూపర్వైజర్ కల్పన మాట్లాడుతూ మండల వ్యాప్తంగా ఆడపిల్లలకు 18 సంవత్సరాలు పూర్తి అబ్బాయిలకు 21 సంవత్సరం పూర్తి అయిన తర్వాతే వివాహాలు చేయాలని అన్నారు నిర్దేశత వయసులోపు వివాహాలు జరిపినట్లయితే చట్టం ప్రకారం సంబంధిత అధికారులు చర్యలు తీసుకుంటారని అన్నారు వివాహానికి హాజరైన వారికి కూడా శిక్ష ఆరుగులని అన్నారు ఎక్కడైనా బాల్య వివాహం జరుగుతుందని తెలిస్తే వెంటనే చైల్డ్ హెల్ప్ లైన్ నెంబర్ కు 1098 లేదా పోలోసి హెల్ప్ లైన్ నెంబర్ 100 కు ఫోన్ చేయాలని తెలిపారు ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ బి సరస్వతి తల్లిదండ్రులు జయలక్ష్మి ధనలక్ష్మి భారతి అక్కమ్మ పెద్దక్కరాములమ్మ తదితరులు పాల్గొన్నారు

## రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో టిడిపి గెలుపే ధ్యేయంగా పనిచేయాలి -- గుడిసె ఆది కృష్ణమ్మ పిలుపు




ఆదోని, ఫిబ్రవరి 21 (అనంత ప్రభ)
రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ ఘన విజయం సాధించేందుకు మండల, నగర, పట్టణ స్థాయి అధ్యక్షులు మరియు ప్రధాన కార్యదర్శులు సమన్వయంతో కృషి చేయాలని పార్టీ నాయకులకు జిల్లా పార్టీ అధ్యక్షులు గుడిసె ఆది కృష్ణమ్మ పిలుపునిచ్చారు. శుక్రవారం కర్నూలులోని జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మండల/నగర/పట్టణ అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శుల సమావేశం ఆమె అధ్యక్షతన నిర్వహించబడింది.

ఈ సమావేశానికి డీసీఎంఎస్ చైర్మన్ సోమిశెట్టి వెంకటేశ్వర్లు, డీసీఎంఎస్ చైర్మన్ వై. నాగేశ్వరరావు యాదవ్, కురువ కార్పొరేషన్ చైర్మన్ దేవేంద్ర, వాల్మీకి కార్పొరేషన్ చైర్మన్ పి. కప్పట్రాళ్ల బొజ్జమ్మ, పార్టీ రాష్ట్ర నాయకులు చంద్రశేఖర్ రాజ్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.

సమావేశంలో నాయకులు మాట్లాడుతూ గ్రామ స్థాయి నుంచి బూత్ స్థాయి వరకు పార్టీని బలోపేతం చేయాలని, కార్యకర్తలతో నిరంతర సంప్రదింపులు కొనసాగించాలని సూచించారు. ప్రజా సమస్యలపై స్పందిస్తూ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని, పార్టీ సిద్ధాంతాలను విస్తృతంగా ప్రచారం చేయాలని నిర్ణయించారు.

ఈ కార్యక్రమానికి అమర్నాథ్ గౌడ్, పి. దామోదర్, కేటి వెంకటేష్, కాశిం వలి, మహేష్ కుమార్, తిమ్మప్ప, బోయ తిరుపతయ్య, జి. మల్లికార్జున, సి. సురేష్ నాయుడు, పల్లెపాడు రామిరెడ్డి, కే. శ్రీనివాసులు, కే. పురుషోత్తం, కే. శివప్ప, ప్రధాన కార్యదర్శులు ప్రసన్న లక్ష్మి, జి. కిష్టయ్య, గురుస్వామి, రాజేష్, నర్సింలు, వెంకటరమణ, రామాంజనేయులు, పట్టాభి, కే. రాజు తదితరులు పాల్గొన్నారు.

## ప్రకృతి వ్యవసాయం తోనే భూమికి పునర్జీవం, డిపిఎం లక్ష్మనాయక్




రాప్తాడు, ఫిబ్రవరి 21 (అనంత ప్రభ)
రాప్తాడు మండల పరిధిలోని గాండ్ల పర్తి గ్రామంలో సిటీ అండ్ డీపీఎం లక్ష్మీనాయక్ ఆదేశాలు మేరకు గ్రామ రైతు . పోతలయ్య పిఎండిఎస్ 25 రకాల విత్తనాలు ఘన జీవామృతం తో మరియు బీజామృతం. తో విత్తనశుద్ధి చేసి వేయడం జరిగింది. ప్రధాన పంటలు ఐదు రకాలు. సజ్జ ఆముదం కంది గోరుచిక్కుడు అనుములు 20 రకాల జీవవైద్య పంటలు పెట్టడం జరిగింది. పిఎండిఎస్ వల్ల;అధిక వేడిని తట్టుకునే శక్తి, అన్ని రకాల పోషకాల పంటలకు అందుబాటులో ఉండడమే కాకుండా కలుపు కూడా తగ్గుతుందని పంట ఏదైనా ప్రకృతి వ్యవసాయం తోనే అధిక దిగుడును సాధించవలసిని భూమిక పునర్జీవం కూడా ప్రకృతి వ్యవసాయంతోని సాధ్య పడుతుందని భూమిలో తేమ నిలువ శక్తి పెరుగుతుంది,భూమి కోతకు గురి కాదు,పంట దిగుబడి పెరుగుతుంది. ఈ కార్యక్రమం లో, ఎఫ్ ఎం టి వై. దేవి , ఐ సి ఆర్ పి లు. సల్లప్ప. పోతలయ్య. చెంద్రశేఖర్. కిష్టయ్య రైతులు తదితరులు పాల్గొన్నారు

## బల్లెకల్ గ్రామంలో జాతరకు ఆహ్వానం -- టిడిపి సీనియర్ నాయకుడు ఉమాపతి నాయుడుకు నాయకుల ఆహ్వానం




ఆదోని, ఫిబ్రవరి 21 (అనంత ప్రభ)
బల్లెకల్ గ్రామంలో నిర్వహించనున్న జాతరకు గ్రామ నాయకులు టిడిపి సీనియర్ నాయకుడు ఉమాపతి నాయుడు ను మర్యాదపూర్వకంగా కలిసి ఆహ్వానించారు. ఈ సందర్భంగా జాతర ఏర్పాట్లు, గ్రామ ప్రజల భాగస్వామ్యం, కార్యక్రమాల నిర్వహణపై ఆయనతో చర్చించారు. జాతరను ఘనంగా నిర్వహించేందుకు తమ వంతు సహకారం అందిస్తామని నాయకులు తెలిపారు. గ్రామ సంప్రదాయాలను కాపాడుతూ భక్తి, సాంస్కృతిక కార్యక్రమాలతో జాతరను విజయవంతం చేయాలని నిర్ణయించారు. ఈ కార్యక్రమంలో పలువురు గ్రామ పెద్దలు, యువ నాయకులు పాల్గొన్నారు

## అంజన్నను దర్శించుకున్న ఎమ్మెల్యే అమిలినేని



కల్యాణదుర్గం, ఫిబ్రవరి 21 (అనంత ప్రభ)
ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు గారి సోదరుడు అమిలినేని ఎర్రిస్వామి మనుమరాలు యశ్న కేశకండన మహోత్సవం హోలహార్వి శ్రీ ఆంజనేయ స్వామి సన్నిధిలో పాల్గొని చిన్నారిని ఆశీర్వదించిన ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు గారు

## రాయదుర్గం నియోజకవర్గం లో బొగ్గుల బట్టీల అక్రమ దందా బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి జోనల్ కన్వీనర్ చిందనూరు నాగరాజు



రాయదుర్గం, ఫిబ్రవరి 21 (అనంత ప్రభ)
రాయదుర్గం మండలం వేపరాల, కనేకల్లు మండలం లచ్చుమేరీ గ్రామ సమీపంలో అక్రమ బొగ్గుబట్టీలు బాగా పెరిగిపోతున్నాయి. పర్యావరణానికి తీవ్రము ఉప్పు వాటిల్లుతుంది. స్థానికులు శ్వాస సంబంధ రోగాల బారిన పడుతున్నారు. అక్రమార్కులు అటవీ శాఖ అధికారుల కళ్ళుగప్పి ప్రభుత్వ ఆదాయానికి గండి పుట్టి కోట్లకు పొడగలు ఎక్కుతున్నారు. వేపరాల గ్రామంలో బొగ్గుల బట్టీల నిర్వాహకుడు అనుమతులు తీసుకున్న కీలాన్స్ తో పాటు అన్నదికారికంగా పెద్ద ఎత్తున ఓపెన్ బట్టి లలో బొగ్గులు కాలుస్తూ అక్రమాలకు పాల్పడుతున్నాడు. గ్రామంలో విపరీతమైన కాలుష్యం ఏర్పడుతోంది. అధిక లోడుతో ట్రాక్టర్లలో కలప తరలించడం ప్రమాదకరంగా ఉన్నప్పటికీ సంబంధిత రవాణాశాఖ అధికారులు పట్టించుకోవడం లేదు. బట్టీలలో కార్మికులకు కనీస సదుపాయాలు కల్పించకుండా శ్రమ దోపిడీకి పాల్పడుతున్నారు. బాల బాలికలు చదువుకు దూరం అవుతున్నారు. పని చేసే చోట మహిళా కార్మికులకు మరుగుదొడ్లు ఏర్పాటు చేయాల్సి ఉండగా బట్టీల నిర్వాహకులు సౌకర్యాలను విస్మరించారు. వేపరాల లచ్చుమేరీ గ్రామాల్లో అనధికారిక బొగ్గుల బట్టీల నుంచి తయారవుతున్న కోట్ల రూపాయల విలువ చేసే నల్లబంగారం రాత్రికి రాత్రి పక్క రాష్ట్రాలకు తరలిపోతోంది. అటవీ శాఖ అధికారులు, రెవెన్యూ, అక్రమంగా స్థానిక పోలీస్ అధికారులు చర్యలు తీసుకుని బొగ్గుల మాఫియాను అరికట్టాల్సిన అవసరం ఎంతైనా ఉంది. పర్యావరణ, రెవిన్యూ, శాఖ మరియు స్థానిక పోలీస్ వారు అధికారులు దృష్టి దృష్టి లేకుండా. రాత్రులు నడుస్తున్న అక్రమ బట్టీలు పై స్థానికులు ఆందోళన చెందుతున్నారు. గ్రామ సమీపంలో గత కొద్ది నెలలుగా బొగ్గుల బట్టీలు బాగా పెరుగుతున్నాయి. రాత్రి సమ-యంలో రహస్యంగా నిప్పు పెట్టి అడవి కల్పన కాల్చి బొగ్గులు తయారు ప్రస్తుతం ఈ ప్రాంతాలలో పదుల సంఖ్యలో పట్టీలు నిర్వర్తిస్తున్నారు. ఒక బట్టి నుంచి 100 క్వింటాళ్ల బొగ్గు తయారవుతుంది. ముడి సరుకు అడవి నుంచి ఇతర ప్రాంతాల నుంచి తీసుకొచ్చి కలప దుంపలు తీసుకురావడం జరుగుతుంది. పర్యావరణ ప్రభావం చాలా ఎక్కువ భారీ పొగా కాలుష్యం వల్ల స్థానికులు శ్వాస సంబంధిత సమస్యల మరియు పంటలు దెబ్బ తినడం అటవీ సంపద నాశనం కావడం జరుగుతుంది. అటవీ శాఖ చట్టం 1980 ఎయిర్ పొల్యూషన్ కంట్రోల్ బోర్డు నిబంధనలు పర్యావరణ అనుమతులు లేకుండా కొన్ని నడుస్తున్నాయి. కొన్ని అనుమతులు ఉన్నప్పటికీ ఇచ్చినా అనుమతులు ఒక విధంగా ఉంటే వీరు నియమా నిబంధనలను తుంగలో తొక్కి ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారు. రాత్రంతా పొగతో ఊపిరాడకుండా ఉంటుంది పిల్లల ఆరోగ్యం దెబ్బతింటుంది. అటవీశాఖ అధికారులు మరియు స్థానిక పోలీసులు ఎమ్మార్వో చేయాలని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. స్థానికులు చాలా సార్లు దీనిపై కంప్లైంట్ చేసిన ఎవరు స్పందించడం లేదని వాపోతున్నారు. అటవీ శాఖ పోలీస్ పర్యావరణ శాఖ వెంటనే దీనిపై రైడ్ చేసి పట్టిలను కూల్చివేయాలని. అక్రమ బొగ్గు రవాణాపై కఠిన చర్యలు తీసుకోవాలని స్థానికుల ఆరోగ్యం పర్యావరణ రక్షణకు తక్షణమే చర్యలు తీసుకోవాలని బహుజన్ సమాజ్ పార్టీ డిమాండ్ చేస్తుంది. దీనిపైన వెంటనే అధికారులు చర్యలు తీసుకోవాలని లేని పక్షంలో బహుజన్ సమాజ్ పార్టీ కలెక్టర్ గారి దృష్టికి అదేవిధంగా రాష్ట్రస్థాయి అధికారుల దృష్టికి తీసుకెళుతుంది అని తెలియజేస్తున్నాను. అప్పటికి స్పందించకపోతే ఉద్యమ రూపంలో సమాధానం చెబుతుందని తెలియజేస్తున్నాం